ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక    epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 265 | శనివారం 23-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



### తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం

హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మే 22

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ప్రకటించారు. ఇందుకోసం ప్రజా ప్రభుత్వం -మిగతా 2 లో






## ఉప్పల్‌లో సన్‌రైజర్స్ జయభేరి..

### ఆర్‌సీబీపై 55 పరుగుల తేడాతో ఘన విజయం

- ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, క్లాసెన్ హాఫ్ సెంచరీల విధ్వంసం
- మెరుగైన రన్‌రేట్‌తో క్వాలిఫయర్ 1కు చేరిన ఆర్‌సీబీ, గుజరాత్ టైటాన్స్

న్యూఢిల్లీ /సామాజిక తెలంగాణ న్యూస్ మే 22

భారీ విజయంతో క్వాలిఫయర్ 1 ఆడాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలపై ఆర్సీబీ నీళ్లు చల్లింది. ఉప్పల్‌లో 256 పరుగులు ఛేదనలో ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమివ్వగా.. కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సన్‌రైజర్స్ బౌలర్లు గొప్పగా రాణించినా ఆర్సీబీని 165లోపు కట్టడి చేయలేకపోయారు. దాంతో.. -మిగతా 2 లో



2

## భారత్‌లో భానుడి భగభగలు..

- ప్రపంచంలో టాప్-50 వేడి నగరాలు ఇక్కడే
- మధ్య భారత్‌లో వడగాలుల తీవ్రత ఎక్కువ



## పెద్దల ఎన్నికకు.. నగారా!

- 24 రాజ్యసభ స్థానాలకు ఈసీ నోటిఫికేషన్
- ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నిక
- జూన్ 1 నుంచి నామినేషన్ల స్వీకరణ
- 18న పోలింగ్, అదే రోజు కౌంటింగ్

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో ఖాళీ కానున్న 24 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 4 స్థానాలతో పాటు గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు ఓట్లు లెక్కిస్తారు. జూన్ 1న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ కాగా జూన్ 9న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 10వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని వివరించింది. జూన్ 18వ తేదీన ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామంది. అదే రోజు కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాన్ని ప్రకటిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. గుజరాత్‌లో 4, కర్ణాటకలో 4, మధ్యప్రదేశ్‌లో 3, రాజస్థాన్‌లో 3, జార్ఖండ్‌లో 2 స్థానాలతో పాటు మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరంలో ఒక్కో -మిగతా 2 లో

## విషపూరిత ఫార్మాసిటీకి స్వస్థి చెప్పాం

### ప్రపంచ స్థాయి ఫ్యూచర్ సిటీకి నాందీ పలికాం ....

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ....
- సంక్షేమ పథకాల అమలు బాధ్యత అధికారులదేనన్న ఎమ్మెల్యే

హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మే 22

ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా మనుగడను దెబ్బతీసేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన విషపూరిత ఫార్మాసిటీని రద్దు చేసి, ప్రపంచస్థాయిలో ఈ ప్రాంతాన్ని నిలబెట్టేలా ఫ్యూచర్ సిటీకి నాందీ పలికామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, కల్వకుర్తి ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, యాదయ్య, ఈర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కార్పొరేషన్ల ఛైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, -మిగతా 2 లో



2

## కండోమ్‌ల ఉత్పత్తిపై యుద్ధ ప్రభావం..

### ధరలు పెరిగే అవకాశం!





## నేడు యాదగిరిగుట్టకు సీఎం రేవంత్

### వేద పాఠశాలకు భూమిపూజ

హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మే 22

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వేద పాఠశాలకు భూమిపూజ, లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి -మిగతా 2 లో


## నియోజకవర్గం ప్రగతికి బంగారు బాటలు ....

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ....
- పెద్దఅంబర్పేట్ డివిజన్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం




ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ మే 22

ప్రజాప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. పెద్ద అంబర్ పేట్ డివిజన్ లో రూ. 2.96కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు విన్నవించిన పలుసమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. రెండేళ్ల కాలంలోనే కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వం నుంచి తెప్పించి, నియోజకవర్గం రూపురేఖలు మార్చివేస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకతీతంగా నిధులు కేటాయిస్తున్నామని... ప్రజాప్రతినిధులంతా ప్రగతిక్రతువులో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధి నిరోధకులు చేసే విమర్శలు పట్టించుకోవాల్సిన అవసరంలేదని ఆయన ప్రజలకు తెలిపారు.



## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

2

### ఐఏఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా

# ఉప్పల్‌లో సన్‌రైజర్స్ జయభేరి..

మొదటి తరువాయి



హైదరాబాద్ మూడో స్థానానికే పరిమితమైంది. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్‌కు బౌలర్లు భారీ స్కోర్ సమర్పించుకోగా.. ఆర్సీబీకి ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమిచ్చాడు. శివాంగ్ ఓవర్లో మూడు సిక్సర్లు, ఫోర్‌తో ఏకంగా 23 పరుగులు పిండుకున్నాడు. ప్రమాదకరంగా మారిన అయ్యర్‌ను మలింగ బోల్తా కొట్టించాడు. సిక్సర్‌కు యత్నించిన అయ్యర్ మిడాన్‌లో అభిషేక్ చేతికి చిక్కాడు. కాసేపటికే షకీబ్ ఓవర్లో కవర్స్‌లో ఆడిన విరాట్ కోహ్లీ(15) స్మరణ్ చేతికి చిక్కాడు. దాంతో. పవర్ ప్లేలో ఆర్సీబీ 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. కీలక వికెట్లు పడడంతో పడిక్కల్, పటిదార్ ఇన్నింగ్స్ నిర్మించాలనుకున్నారు.
కానీ, పడిక్కల్‌ను ఔట్ చేసి రెండో వికెట్ సాధించాడు మలింగ. ఆ తర్వాత కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) .. సన్‌రైజర్స్ క్వాలిఫయర్ 1 అవకాశాల్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఆడాడు. పెద్ద షాట్లకు వెళ్లకుండావికెట్ కాపాడుకుంటూ స్ట్రయిక్ రొటేట్ చేశారు. పార్ట్ టైమ్ బౌలర్ హెడ్ ఓవర్లో పాటిదార్ పెద్ద షాట్ ఆడి బౌండరీ వద్ద చిక్కాడు. 55 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ జయభేరి మోగించింది.


**ఇషాన్, క్లాసెన్ దంచేయగా**

క్వాలిఫయర్ 1 పై కన్నేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టాపార్డర్ విధ్వంసంతో కొండంత స్కోర్ కొట్టింది. ఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మ(56) మెరుపు ఆరంభాన్విప్వగా.. ఇషాన్ కిషన్(79), క్లాసెన్(51) జోడీ తర్ద శతకాలతో ఆర్సీబీ బౌలర్ల భరతం పట్టింది. వీరిద్దరూ శతక భాగస్వామ్యం నెలకొల్పగా.. డెత్ ఓవర్లలో నితీశ్ రెడ్డి(29 నాటౌట్) సిక్సర్లతో రెచ్చిపోగా హైదరాబాద్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించి

# భారత్‌లో భానుడి భగభగలు..

**- ప్రపంచంలో టాప్-50 వేడి నగరాలు ఇక్కడే**

**-మధ్య భారత్‌లో వడగాలుల తీవ్రత ఎక్కువ**



**న్యూఢిల్లీ, సామాజిక తెలంగాణ న్యూస్ మే 22**

భారత్‌లో భానుడి ఉగ్ర రూపానికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం ఉదయం ఉష్ణోగ్రతలను లెక్కలోకి తీసుకుంటే..ప్రపంచంలోనే టాప్-50 అత్యంత వేడి నగరాలు మొత్తం భారత్‌లోనే ఉన్నాయి. ఒడిశాలోని బాలన్‌గిరిలో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎయిర్‌క్వాలిటీ అండ్ వెదర్ ట్రాకర్ ఏక్యూల్.ఇన్ ఈ గణాంకాలను విడుదల చేసింది. శుక్రవారం ఉదయానికి మహారాష్ట్రలోని చంద్రాపుర్, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్య భారత్‌లో వడగాలుల తీవ్రత ఎక్కువ
న్యూఢిల్లీ, మే 22: భారత్‌లో భానుడి ఉగ్ర రూపానికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం ఉదయం ఉష్ణోగ్రతలను లెక్కలోకి తీసుకుంటే..ప్రపంచంలోనే టాప్-50 అత్యంత వేడి నగరాలు మొత్తం భారత్‌లోనే ఉన్నాయి. ఒడిశాలోని బాలన్‌గిరిలో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎయిర్‌క్వాలిటీ అండ్ వెదర్ ట్రాకర్ ఏక్యూల్.ఇన్ ఈ గణాంకాలను విడుదల చేసింది. శుక్రవారం ఉదయానికి మహారాష్ట్రలోని చంద్రాపుర్, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# కండోమ్‌ల ఉత్పత్తిపై యుద్ధ ప్రభావం..

ధరలు పెరిగే అవకాశం!

**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్ మే 22**



పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు చివరికి కండోమ్‌ల ఉత్పత్తులపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కండోమ్‌ల ప్రాథమిక నిర్మాణం సహజ రబ్బరు లాటెక్స్‌పై ఆధారపడినప్పటికీ, తుది ఉత్పత్తిని సిద్ధం చేయడానికి చమురు నుంచి సేకరించే మిశ్రమం ఎంతో అవసరం అవుతుంది. ముడి చమురు ధరలు పెరిగిన కారణంగా కండోమ్‌ల తయారీకి అవసరమైన లూబ్రికెంట్లు, సింథటిక్ రబ్బర్, స్టెబిలైజింగ్ కెమికల్స్ వ్యయం పెరుగుతున్నది. కండోమ్‌ల లూబ్రికేషన్ కోసం తయారీదారులు సిలికాన్ ఆయిల్‌పై, ప్యాకేజింగ్ కోసం అల్యూమినియం ఫాయిల్స్, ప్లాస్టిక్ ఫిల్మ్‌లపై అధికంగా ఆధారపడుతుంటారు. వీటి ధరలు పెరిగిన కారణంగా కండోమ్ ఉత్పత్తుల రిటైల్ ధరలను పెంచడం తప్పనిసరి అవుతున్నదని భారత్‌కు చెందిన హెల్త్‌కేర్ కంపెనీ 'మ్యాన్‌కైండ్ ఫార్మా' తెలిపింది. పెరిగిన ముడిసరుకు ఖర్చుల భారాన్ని వినియోగదారులపై మోపడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటి తరువాయి



కృతనిశ్చయంతో పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని అన్నారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయమని వివరించారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని అన్నారు. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు, అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయమని చెప్పారు. రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో మరింత సానుకూల దృక్పథంతో బ్యాంకులు ముందుకు రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై ప్రభుత్వం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని తెలిపారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలో స్థిరమైన ప్రగతి సాధిస్తోందని తెలిపారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని భట్టి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏయే రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువగా దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా



న్యూఢిల్లీ,
రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

# ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి...



**పాపన్నపేట సామాజిక తెలంగాణ న్యూస్ మే 22**

ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు..సంగారెడ్డి జిల్లాలోని నవాబ్ పేట గ్రామానికి చెందిన కంకరి నాగరాజు(31)కు అపుడపుడు ఫిట్స్ వస్తుంది. అమ్మవారి దర్శనం కోసం శుక్రవారం ఉదయం ఏడుపాయలకు వచ్చాడు. ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో స్నానం చేయడానికి నీటిలోకి దిగాడు. నీటిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగాడు. కాసేపటికి అటుగా వెళ్లిన స్థానికులు ఒడ్డుపై ఉన్న చెప్పులు, బట్టలు, ఫోన్ ను గుర్తించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి మానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# పెద్దల ఎన్నికకు..నగారా!

మొదటి తరువాయి

రాజ్యసభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.

**ఏపీలో నాలుగు స్థానాలకు...**

వాటితో పాటూ ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. జూన్ 21వ తేదీతో వైసీపీ నుంచి ఎంపికైన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్‌తో పాటు టీడీపీ నుంచి ఎంపికైన కనకమేడల రవీంద్రకుమార్ పదవీ కాలం ముగియనుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమిలోని పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. దాంతో ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమి కైవసం చేసుకోనుంది.

# నేడు యాదగిరిగుట్టకు సీఎం రేవంత్

మొదటి తరువాయి



బయలుదేరుతారు. అనంతరం 9:15 గంటలకు ప్రతిపాదిత వేద పాఠశాల స్థలానికి చేరుకుంటారు. 9:15 నుంచి 9:45 మధ్య వేద పాఠశాలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. సరిగ్గా ఉదయం 9:37 గంటలకు ఎస్ఎల్ఎన్ఎస్‌డీ వేద పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. 9:50కు వేద పాఠశాల స్థలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బయలుదేరుతారు రేవంత్ రెడ్డి. 10 గంటలకు దేవాలయానికి చేరుకుంటారు. 10 నుంచి 10:30 వరకూ స్వామివారిని దర్శించుకుంటారు. 10:30కు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి 10:40కి అక్కడికి చేరుకుంటారు. దయం 10:40 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. 11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11:10కి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం 11:15కు యాదగిరిగుట్ట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

# విషపూరిత ఫార్మాసిటీకి స్వస్తీ చెప్పాం ....

మొదటి తరువాయి



అధికారులు హాజరయ్యారు. 99రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా చర్చించారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్లు తదితర పథకాల అమలు తీరును సమీక్షించారు. వరి పంటకి కల్పిస్తున్న బోనస్ తో 1, 464మంది రైతులకు ప్రయోజనం చేకూరినట్లు అధికారులు వివరించారు. లక్షా 5వేల 978 కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేసి తమ చేతికి ఇచ్చినా దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తోందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేశారు. ప్రయోజనం చేకూరినట్లు అధికారులు వివరించారు. లక్షా 5వేల 978 కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేసి తమ చేతికి ఇచ్చినా దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తోందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేశారు.

# అన్నారుగూడెం గ్రామంలో





## -పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్ ప్రభాకర్,ఉప సర్పంచ్ కెవి ...

**తల్లాడ ఏప్రిల్ 21, సామాజిక తెలంగాణ న్యూస్...**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ మరియు ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్రావు (కె.వి) శుక్రవారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ లబ్ధిదారులు వారి ఫోటో,అతంటికేషన్, పర్సనల్ డేటా తదితర విషయాలను తిరిగి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్న నేపథ్యంలో అన్నారు గూడెం గ్రామ పంచాయతీలో సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా సర్పంచ్,ఉప సర్పంచ్ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలన చేశారు. ఈజిఎస్ పనులు పరిశీలన : గ్రామంలో



జరుగుతున్న ఈజీఎస్ పనులను శుక్రవారం వారు పర్యవేక్షించారు. పని కేంద్రానికి చేరుకొని జరిగే పనులను పర్యవేక్షించారు.ఎండ తీవ్రత అధికంగా ఉండడం చేత కూలీలు ఉదయం త్వరగా పని ప్రదేశానికి చేరుకొని త్వరగా పని ముగించుకోని ఇంటికి త్వరగా వెళ్లేలా సిబ్బంది చొరవ తీసుకొవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అంతేకాకుండా సిబ్బంది పని ప్రదేశంలో ఉండవలసిన సదుపాయాలు పక్కాగా అందుబాటులో ఉంచాలని సూచించారు. దుగ్గినేని రావమ్మకు ఘన నివాళులు : గ్రామానికి చెందిన దుగ్గినేని రావమ్మ శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మరియు స్థానిక నాయకులు రామమ్మ గృహానికి చేరుకుని ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, తల్లాడ మండల మాజీ టిడిపి అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య,వార్డు మెంబర్ సూదా హనుమంతురావు, నాయకులు మారెళ్ళ దేవేందర్, పొన్నం కృష్ణయ్య, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, సుంకర సురేష్ ,చీకటి వెంకటేశ్వర్లు ,గుమ్మ రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, గుమస్తా రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

## -ఆదివారం ఆనంద్ నగర్, మల్కాజ్ గిరి లో మెగా రక్తదాన శిబిరం

**హైదరాబాద్, మే 22, సామాజిక తెలంగాణ:-**
భానుడి ప్రతాపంతో వేసవిలో రక్త దాతలు కొంత వెనుకడుగు వేస్తుంటారు తద్వారా రక్తం దొరకక తలసీమియా చిన్నారులు, వారి తల్లిదండ్రుల బాధలు వర్ణనాతీతం వారి జీవితం గాలిలో దీపంలా విలవిలలాడుతోంది. ప్రతి 15 రోజులకు రక్తం ఎక్కించడం తప్పని సరి. రక్త దాతల కోసం తమకు సహాయం చేసే ఆసుపత్రి, వైద్యుల కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తుంటారు. అలాంటి దయనీయ పరిస్థితిలో మానవతా దృక్పథంతో ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వారు ఉచితంగా భోజన వసతులు కల్పిస్తూ రక్తం ఎక్కించడం కూడా జరుగుతుంది. అంతేకాకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందించడం జరుగుతుంది. ఈ సేవలను స్వయంగా వీక్షించిన సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు, తుమ్మల విజయకాంత్ సహకారంతో ఆనంద్ బాగ్ రెసిడెన్స్ అసోసియేషన్ భవనంలో ఈనెల 24న ఆదివారం ఉదయం



9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు రక్తదాన శిబిరం ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి బ్రౌచర్ ను ఆవిష్కరించి తలసీమియా చిన్నారుల కోసం రక్తదానం చేసి తలసీమియా జీవితాలకు చేయూత నివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ కాలనీ వాసులకు కరపత్రం లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అడ్వైజర్ రామలింగేశ్వరరావు, ప్రసిడెంట్ మురళీకృష్ణ, కాలని వైస్ ప్రెసిడెంట్ ప్రీతం రామకృష్ణ, తలసేమియా కోఆర్డినేటర్ డాక్టర్ టి సురేందర్, వాలంటీర్స్ తుమ్మల విజయ్ కాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాక కొమురయ్య యాదవ్ జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**భువనగిరి,మే 22 సామాజిక తెలంగాణ**
భువనగిరి మండలంలోని రాయగిరి పరిధిలోగల సహృదయ,వృద్ధ అనాధాశ్రమంలో పాక కొమురయ్య యాదవ్ జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన కుమారుడు నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్ పాక జహంగీర్ యాదవ్,రేవతి దంపతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పాక అండాలు, బంధువులు,మిత్రులు వోల్లాల లింగయ్య యాదవ్,చుక్కల శంకరయ్య యాదవ్,శెట్టి సుప్రీం యాదవ్,కొండాపురం ఉపేందర్ లు పాల్గొన్నారు.

## పీరీల "మజీద్" పునర్ నిర్మాణానికి గుంట శ్రీశైలం ఆర్థిక సహాయం



**మందమర్రి మే 23: (సామాజిక తెలంగాణ):**
మందమర్రి పట్టణంలో అంగడిబజార్ 21 వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న పిరీల మసీదు (ఆశిర్ ఖానా) కొరకు పీరీల మజీద్ పెద్దమనిషి ఎండీ జమీల్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మంచిర్యాల జిల్లా కుర్మా సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం పీరీల మసీదు పునర్ నిర్మాణ ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంకం రాజ్ కుమార్,చేగొండ శంకరయ్య,కత్తి రమేష్, తదితరులు,పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

### -కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు



**తల్లాడ మే 21,సామాజిక తెలంగాణ న్యూస్...**
అన్నారుగూడెం గ్రామంలో గొడ్ల వెంకటేశ్వర్లు నాగమణి దంపతుల కుమారుడు వరుడు చిరంజీవి సూరిబాబు వివాహం కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన వధువు చిరంజీవి రాఘవి తో వివాహం ఘనంగా జరిగింది.ఈ వివాహ రిసెప్షన్ వేడుక శుక్రవారం అన్నారుగూడెం సాయిబాబా కళ్యాణమండపం నందు జరిగింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి,దీవి ంచారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, పిల్లాపాపలతో ఉన్నతమైన స్థితిలో నిలవాలని.ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, నాయకులు గొడ్ల కృష్ణ, జి.సాల్మన్ ఇస్నపల్లి లోకయ్య,ఇస్నపల్లి చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి మండలం బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు జి.సతీష్ శర్మ గారిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం మే 22 న్యూస్ ప్రతినిధి.**
పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన మండల పార్టీ మాజీ అధ్యక్షులు జి సతీష్ శర్మ గారి తండ్రి రిటైర్ టీచర్ శ్రీనివాస్ శర్మ గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంటగ్రామ సర్పంచ్ అశోక్ మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, రఘు వర్ధన్ రెడ్డి, భూషయ్య, నరేష్, ఖాజా హుస్సేన్, రమేష్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఇప్పుడే ఇక్కడే అడ్మిషన్లు ఓపెన్ ఎన్ టి పి సి లోని రావుస్ శ్రీ అక్షర ( సీబీఎస్సీఈ) విద్యాలయం హై స్కూల్




**మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
గోదావరిఖని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని రావుస్ స్కూలు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసినటువంటి స్కూల్ చిన్నారులకు ఉత్తమ భవిష్యత్తును అందించే విద్యాలయం రావుస్ శ్రీ అక్షర విద్యాలయం హై స్కూల్ గోదావరిఖని సీబీఎస్సీఈ కరికలంతో నాణ్యమైన విద్యాభ్యాసం కంప్యూటర్ ల్యాబ్ మరియు స్మార్ట్ క్లాస్ రూమ్ లతో ఆధునికరణ బోధన సైన్స్ లాబ్ ఐఐటి ఫౌండేషన్తో విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దిశ విశాలమైన లైబ్రరీ తో జ్ఞాన వికాసం తో అనుభవజ్ఞులచే ఉత్తమ మార్గదర్శనం బాస్కెట్బాల్ మరియు అండర్ గ్రౌండ్ తో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఫిట్నెస్ మీ పిల్లలకు సరైన ఆరంభం ఇక్కడే అడ్మిషన్స్ ఓపెన్ రావుస్ శ్రీ అక్షర విద్యాలయ హై స్కూల్ అడ్మిషన్లు ఓపెన్ రావుస్ శ్రీ అక్షర విద్యాలయ హై స్కూల్ గోదావరిఖని ఇప్పుడే అడ్మిషన్ల కొరకు సంప్రదించండి ..

## “దళిత రత్న “రామంచ కుమార్ కు ఘన సన్మానం



**మంచిర్యాల మే 22, (సామాజిక తెలంగాణ):** దళిత ప్రజల అభివృద్ధికై ఉత్తమ సామాజిక సేవలు అందించినందుకు గాను మందమర్రి పట్టణ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో శుక్రవారం “దళిత రత్న” అవార్డు గ్రహీత రామంచ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, నాయకులు,కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొలిపాక సదానందం,ఎన్ఎస్యుఐ నాయకులు అర్జున్, యువజన నాయకులు రాయబారపు కిరణ్, నాయకులు వేముల శ్రీనివాస్ మరియు వారి మిత్ర బృందం బొడ్డు రమేష్,ప్రకాష్,టి.రవి కుమార్ తదితరులు, పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**- కనీస వేతనాల పెంపుతో కోటి 11 లక్షల మంది కార్మికులకు లబ్ధి...**

**- కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్..**



**పాపన్నపేట,సామాజిక తెలంగాణ, మే:22** కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కార్మిక పక్షపాతులని మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కార్మికులు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనిని నేడు ప్రజా ప్రభుత్వం చేసి చూపిందన్నారు. కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాల సవరణకు తీసుకున్న నిర్ణయం కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి 11లక్షల మంది కార్మికులకు లాభం చేకూరనుందని కార్మికుల హక్కులను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఈ ఏడాది జూన్ 1 నుండి పెంచిన కనీస వేతనాలు అమల్లోకి రానున్నాయని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు వెంకటేశం, వివిధ గ్రామాల సర్పంచులు ,నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## భవనాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగిస్తాం

**-ఇరిగేషన్ శాఖ అధికారులు..**



**ఆర్మూర్,మే 22 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లోని 23వ వార్డులో నిజాంసాగర్ సబ్ కెనాల్ పై నిర్మించిన అక్రమ భవనాన్నీ చర్యల నిమిత్తం ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగిస్తామని శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. పెర్కిట్ లోని డిస్ట్రిబ్యూటరీ నెంబర్ 82/2/1లో ఇంటి యజమాని నీటిపారుదల శాఖ ఎన్ఓసి లేకుండా అక్రమంగా గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నిర్మించారన్నారు. మున్సిపల్ అనుమతితోపాటు నీటిపారుదల శాఖ ఎన్ఓసీ తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఎన్ఓసి తీసుకోకుండానే ఇంటి యజమాని కాల్వ స్థలంలో నిర్మాణం చేశాడని రెవెన్యూ, నీటిపారుల శాఖల సంయుక్త సర్వేలో వెల్లడైందన్నారు. అయితే కాల్వ స్థలం,బఫర్ జోన్ లో ఏ మేరకు నిర్మించారో విచారణ జరిపి చర్యల నిమిత్తం ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగిస్తామన్నారు. ఆ తర్వాత ఎన్ఫోర్స్మెంట్ అధికారులు భవనాన్ని పరిశీలించి కాలువపై నిర్మించిన ఇంటి విషయమై చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గంగామోహన్

**-ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం..**

**-గౌరవ అధ్యక్షునిగా సాత్ పుతే శ్రీనివాస్..**




**ఆర్మూర్,మే 22 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సుంకరి గంగామోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం నవనాథపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా మ్యాకల దినేష్, ఉపాధ్యక్షునిగా శికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్ అజీమ్, కోశాధికారిగా తొగర్ల రాజేందర్, గౌరవ అధ్యక్షునిగా సాత్ పుతే శ్రీనివాస్, సలహాదారులుగా మంచిర్యాల నరేందర్, బారడ్ గణేష్,ఈసీ మెంబర్స్ గా తమ్మె వినోద్,గోజురు మహిపాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుంకరి గంగామోహన్ మాట్లాడుతూ.... తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ అధ్యక్షుడు తో పాటు సభ్యులందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు సాగుతనన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఎన్నికల అధికారులుగా మంచిర్యాల నరేందర్, సాత్ పుతే శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు సంజీవ్, శ్రావణ్ ,కోడె మనోహర్, విన్సెంట్, వెంకటేశ్వర్ గుప్తా, సామ సురేష్, మోహన్ రెడ్డి, సూరిబాబు ,చరణ్ గౌడ్, మహేష్ ,గటడి అశోక్,లిక్కి శ్రావణ్, రాంపూర్ శ్రావణ్, చిరంజీవి, ముఖేష్, నితీష్, గటడి అరుణ్, ముద్రకోల వినోద్, గటడి రాజ్ కుమార్, పోహార్ కిరణ్ ,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తలసాని



**మే 22 వెస్ట్ మారేడ్పల్లి (సామాజిక తెలంగాణ)** పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికంగా చేయూత అందించే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ కార్యక్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అమీర్ పేట, బాల నగర్ మండలాలకు చెందిన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ (10), షాదీముబారక్ (23) ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, కొలన్ లక్ష్మీ, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, కూతురు నర్సింహ, గుడిగే శ్రీనివాస్ యాదవ్, వేణు గౌడ్, బాబా, జమీర్, జితేందర్ శుక్లా, లలితా చౌహన్, హరిసింగ్, గులాబ్ సింగ్, శౌకత్ తదితరులు పాల్గొన్నారు.

## కనీవినీ ఎరుగని రీతిలో మక్తల్ పట్టణంలో టౌన్ హాల్ ఏర్పాటుకు చర్యలు

**-హైదరాబాదులో పలు టౌన్ హాల్ లను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి**





**మక్తల్ మే 22 (సామాజిక తెలంగాణ)** మక్తల్ పట్టణంలోని సంత బజారులో ఏర్పాటు చేయనున్న టౌన్ హాల్ ను పూర్తిస్థాయి హంగులతో కనివిని ఎరుగని రీతిలో ఏర్పాటు చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు అందులో భాగంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి సంత్ సేవాలాల్ భవన్ ఇతర భవన్లను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారు పరిశీలించారు మంత్రి వెంబడి పంచాయతీరాజ్ డిఇ ఉపేందర్ ఏఈ అరుణ్ సైతం వెళ్ళగా ఆయా టౌన్ హాళ్లను పూర్తిస్థాయి కొలతలతో పరిశీలించి వాటికి సంబంధించిన పూర్తి రికార్డులను తెలుసుకున్నారు మక్తల్ పట్టణంలో సైతం నూతనంగా నిర్మించబోయే టౌన్ హాల్ ను రవీంద్ర భారతి సంత్ సేవాలాల్ భవన్ తరహాలో ఎక్కడా రాజీ పడకుండా అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దేలా మంత్రి వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారు టౌన్ హాల్ ను అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంచుతూ అన్ని కార్యక్రమాలు టౌన్ హాల్ లో నిర్వహించేలా పూర్తి సదుపాయాలు అక్కడ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు సంతబజార్ లో నిర్మించబోయే టౌన్ హాల్ ను రాష్ట్ర స్థాయి లో తీర్చి దిద్ది మఖ్తల్ టౌన్ హాల్ ను బెంచ్ మార్క్ గా నిలిపేందుకు కృషి చేస్తున్నారు మంత్రి తోపాటు పలు టౌన్ హాల్ లను పరిశీలించిన వారిలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ మార్కెట్ డైరెక్టర్ శాలం మంజూర్ ఇలాహి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

**-బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ రాజీ రెడ్డి.**





**సామాజిక తెలంగాణ దోమ మండలం మే22** దోమ మండల పరిధిలోని వరి పంట సాగు చేసిన రైతుల ఇబ్బందులను తీర్చాలని మండల బీఆర్ఎస్ నాయకులు అధికారులను కోరారు. శుక్రవారం మాజీ సర్పంచుల నేత కె.రాజిరెడ్డి మండల కేంద్రంలోనీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. గన్ని బ్యాగులు లేక రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఖాళీ సంచులు లేవనీ దోమ, లింగన్ పల్లి గ్రామాలకు కలిపి ఒకే కొనుగోలు కేంద్రం ఉంది రెండు గ్రామాల రెవెన్యూ దాదాపు మూడు వేల ఎకరాల ఉంటే యాబై శాతం రైతులు పదిహేను వందల ఎకరాల్లో వరి సాగు చేసిన దోమ సెంటర్ కీ తొంబై వేల బస్తాల పంపిణి జరగాలి వాన కాలం నెత్తిన వచ్చి కటింగ్ సీజన్ స్టార్ట్ అయ్యి నెల రోజులు అవుతున్న దోమ గ్రామంలోని డీసీఎంఎస్ సెంటర్ లో కేవలం పద్దెంది వేల బస్తాలు అంటే 25/ శాతం మాత్రమే రైతులకు ఖాళీ బస్తాలు ఇచ్చారు. కొంత మేర సన్న రకాలు ఉన్న ఇంకా అరవై వేలకు పైగా ఖాళీ బస్తాలు కావాలి ఇది రైతు రాజ్యం అని ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు కళ్ళు తెరిచి చూడండి ఇంకో వారం రోజుల్లో వర్షా కాలం ఇప్పటికే 25/ శాతం ధాన్యాన్ని కూడా లిఫ్ట్ చేయలేరు ఈ విషయం పై జిల్లా డీసీఎంఎస్ మేనేజర్ వెంకట్ రెడ్డితో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఫోన్ లో మాట్లాడారు. ఖాళీ బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా మేనేజర్ తెలిపారనీ అన్నారు. దోమ మండలంలో డీసీఎంస్ ఐకేపీ పిఎసిస్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు ఒక లక్ష అరవై వేలకు పైగా బస్తాలు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చాయనీ వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం మండలంలో 12 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగు అయినట్టు రికార్డులు ఉన్నాయి. దాదాపు ఆరు లక్షల ఖాళీ సంచులు మండల రైతులకు అవసరం ఉంటాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, వార్డు మెంబర్ మనోద్దీన్ పాల్గొన్నారు.

# హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాల పేరుతో 15 లక్షలు కాజేసిన రాచా రాజేందర్, పాపాని శ్రీనివాస్

**-మేడ్చల్ డిఎంహెచ్ఓ కార్యాలయం పనిచేస్తున్న పాపాని శ్రీనివాస్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి..**



**బషీర్ బాగ్, మే 22 (సామాజిక తెలంగాణ) :** అవుట్ సోర్సింగ్ లో హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాలను ఇప్పిస్తామని రాచా రాజేందర్, పాపాని శ్రీనివాస్ 15 లక్షలుగా పైగా వసూలు చేసి మోసం చేశారని బాధితులు పొలం ఐలయ్య, పొలం లక్ష్మీ, పొలం సత్య సాగర్, అది కర్ణాకర్, మామిడి సతీష్, తావిటి స్వాతి లు ఆరోపించారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ ఎల్బీ నగర్లోని ఓ హోటల్లో 15 మంది నిరుద్యోగుల నుండి 1 లక్షచొప్పున వసూల్ చేసి నకిలీ నియామక పత్రాలు అందించి మోసం చేశారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులందరూ నిరుపేద కుటుంబాలకు చెందినవారని చెప్పారు. ఉద్యోగం వస్తే జీవితంలో స్థిరపడవచ్చు అనే ఆశతో 9 రూ.లకు వడ్డీ లకు తీసుకొచ్చి డబ్బులు కట్టామని అవి ఇప్పుడు మిత్తి కి మిత్తి అయ్యాయనీ తాము ఎలా అప్పులు చెల్లించాలో అర్థం కావడం లేదని బోరన విలపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యం అని హెచ్చరించారు. నారపల్లి హెల్త్ అసిస్టెంట్ గా ఉన్న పాపని శ్రీనివాస్ మేడ్చల్ మల్కాజిగిరి డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిప్యూటేషన్ పై ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారని ఆయనపై ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పొన్నం వెంకటేశ్, మామిడి గంగారం, తావిటి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను టార్గెట్ చేస్తూ వరుస రాబరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా గ్యాంగ్ అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్







**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్గొండ బ్యూరో మే 22 . సామాజిక తెలంగాణ.** ఇద్దరు నిందితులు అరెస్ట్, వీరి వద్ద నుండి సుమారు 22 లక్షల విలువైన,75 గ్రాముల బంగారం, ఒక కారు, రెండు సెల్ ఫోన్లు రికవరీ నేషనల్ హైవే పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని వరుస రాబరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరగాళ్ల గ్యాంగ్‌ను నల్గొండ జిల్లా సీసీఎస్ పోలీసులు మరియు కట్టంగూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ.22 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు**

1) (A-1) పాకాల ధర్మ తేజ తండ్రి: గిరిరావు,వయస్సు: 35 సంవత్సరాలు,వృత్తి: లేబర్,నివాసం: చిన్న బీరెల్లి,గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా.

2) (A-2) షేక్ చాంద్ పాషా తండ్రి: మస్తాన్ వలి,వయస్సు: 28 సంవత్సరాలు వృత్తి: కారు డ్రైవర్ నివాసం:రావినూతల గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా. (తేదీ 16-05-2026న కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో అరెస్ట్ చేయబడినాడు)

3) (A-3) సయ్యద్ రంజాన్ వలి,తండ్రి: అబ్దుల్ రెహమాన్,వయస్సు: 27 సంవత్సరాలు,వృత్తి: చికెన్ షాప్,నివాసం: ఎల్‌బి సెంటర్, నందిగామ టౌన్, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

కేసు వివరాలు

1) Cr.No 74/2026 U/S 304 BNS of Kattangur PS.

(2) Cr.No 86/2026 U/S 309 (6) BNS of Kattangur PS.

(3) Cr.No 87/2026 U/S 304 (2) BNS of Kattangur PS.

(4) Cr. No.119/2026 U/S 309 (6) BNS of Narketpally PS.



తేదీ 10-03-2026 రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో కట్టంగూర్ మండలానికి చెందిన అయితగౌని సునీల్ తన స్నేహితుడితో కలిసి ముత్యాలమ్మగూడెం గ్రామ శివారులోని టిఫిన్ సెంటర్ వద్ద భోజనం చేసి తిరిగి బుల్లెట్ బైక్‌పై వస్తుండగా, కట్టంగూర్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన బైక్ ఆపి నిలుచున్నారు. ఈ సమయంలో కారులో వచ్చిన ముగ్గురు దుండగులు వారిపై దాడి చేసి, చంపుతామని బెదిరించి, సునీల్ మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్‌ను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితుడు తేదీ 15-05-2026న కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. దర్యాప్తులో భాగంగా తేదీ 16-05-2026న నల్గొండ ఎక్స్ రోడ్డు, కట్టంగూరులో నిర్వహించిన వాహన తనిఖీల్లో A-2 షేక్ చాంద్ పాషా పట్టుబడగా, నేరానికి ఉపయోగించిన TS08-FX-1231 నంబర్ గల హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఇక పరారీలో ఉన్న A-1 పాకాల ధర్మ తేజ మరియు A-3 సయ్యద్ రంజాన్ వలీ కోసం పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు చేపట్టారు. ఈ రోజు తెల్లవారుజామున 6 గంటల సమయంలో విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా, లారీలో ప్రయాణిస్తున్న ఇద్దరు నిందితులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల మోడ్ ఆఫ్ ఆపరేషన్ (MO) నిందితులు ప్రధానంగా సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల మధ్య హైవే వెంట ఒంటరిగా వెళ్తున్న వృద్ధులు, మహిళలు మరియు బస్ సౌకర్యం లేని ప్రాంతాల్లో నడుచుకుంటూ వెళు న్న ప్రయాణికులను టార్గెట్ చేసేవారు. వారిని బెదిరించి, కొట్టి బంగారు ఆభరణాలు దోచుకునే విధంగా నేరాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు జల్సాలకు అలవాటు పడి గత ఐదు సంవత్సరాలుగా ఖమ్మం, కోదాడ, సూర్యాపేట, చౌటుప్పల్ ప్రాంతాల్లో డకైటీలు, రాబరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ మొత్తం 18 కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు రాత్రి వేళల్లో ఒంటరిగా ఖరీదైన బంగారు ఆభరణాలు ధరించి బయటకు వెళ్లవద్దని, డాబాలపై ఆభరణాలతో నిద్రించవద్దని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, సీఐ డి. చంద్రశేఖర్ రెడ్డి, శాలిగౌరారం ఇన్‌చార్జ్ సీఐ రాఘవరావు, కట్టంగూర్ ఎస్సై ఎం. రవీందర్, ఎస్సై డి. విజయ్ కుమార్, సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు విష్ణువర్ధనగిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, వహీద్ పాషా, కానిస్టేబుళ్లు సాయి, శివరాజ్, జూనైద్, నరేశ్, నాగరాణి, అలాగే కట్టంగూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రామ్మోహన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఎండి. ముజీబ్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

## -ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కౌమార బాలికల హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్గొండ బ్యూరో మే 22 .సామాజిక తెలంగాణ.**
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :-**
కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ చేతుల మీదుగా మీడియా అక్రిడిటేషన్ కార్డుల పంపిణి

**-కలెక్టర్ చేతుల మీదుగా అక్రిడేషన్ కార్డు అందుకున్న క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ కరస్పాండెంట్ వగ్గం ప్రేమ్ కుమార్**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (22)** వనపర్తి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 2026--2028 సంవత్సరానికి సంబంధించి మంజూరైన తొలి విడత మీడియా అక్రిడిటేషన్ కార్డులను శుక్రవారం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం నాయక్ తో కలిసి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జర్నలిస్టు మిత్రులకు కార్డులను అందించి, నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను లాంచన ప్రాయంగా ప్రారంభించారు. మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాధవరావు, శ్రీధర్ రావు, రమేష్, యూసుఫ్, ఎండి.నిరంజన్, భాను ప్రకాష్, చంద్రయ్య, మునీరుద్దీన్, లకు ముందుగా కలెక్టర్ అక్రిడిటేషన్ కార్డులు అందచేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా వనపర్తి జిల్లా క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఆంగ్ల దినపత్రికకు చెందిన కరస్పాండెంట్ వగ్గం ప్రేమ్ కుమార్ అక్రిడేషన్ కార్డును అందుకున్నారు.

# డిప్ అండ్ డెసర్ట్ గొప్ప ప్రారంభం రిబ్బన్ కట్ చేసి షాప్ ప్రారంభించిన

**-పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త**




**హైదరాబాద్, మే22, సామాజిక తెలంగాణ:-** నాగోల్ డివిజన్ పరిధిలోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డిప్ అండ్ డెసర్ట్ షాపును పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా విచ్చేసి షాపు నిర్వాహకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేక్ బోల్స్, డిసార్ట్స్, మిల్క్ షేక్స్, ఐస్ క్రీమ్స్, సాఫ్ట్ డ్రింక్స్ వంటివి లభ్యం అవుతున్న ఈశాప్ మోడ్రన్ గా తీర్చిదిద్దారన్నారు. అదేవిధంగా హైజీనిక్ విషయంలో కూడా స్టాండర్డ్ ను కొనసాగిస్తూ నాణ్యమైన పదార్థాలు అందజేస్తూ కస్టమర్స్ మన్ననలు పొందేలా సేవలు ఉండాలన్నారు. షాప్ కి వచ్చిన కస్టమర్స్ సంతృప్తిగా తిరిగి వెళ్తే మౌత్ టాక్ ద్వారా వ్యాపారం విస్తృతం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధు, నేరెళ్ల కిశోర్, ప్రియాంకిని, సి హెచ్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షుడికి సన్మానం



**ఆర్మూర్,మే 22 (సామాజిక తెలంగాణ):** ఇటీవల రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా గౌడ సంఘం,జిల్లా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు దేగం యాదగౌడ్,ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు రామ గౌడ్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు లింగా గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మండలాల వారిగా గౌడన్నలను ఏకం చేస్తూ, బలోపేతం దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి నియమించినప్పటికీ,కల్లుగీత కార్మికులకు,గౌడ్ అన్నలకు న్యాయం చేసేలా నిధులు సమకూర్చాలన్నారు. కల్లు గీత కార్మికులకు పెన్షన్ సదుపాయం,ప్రమాద బీమాను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా గౌడ సంఘం, మండలాల గౌడ యువజన సంఘం సన్మానించిన వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ యువజన కార్యవర్గం,వివిధ మండలాల యువజన కార్యవర్గం,గౌడ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాణాంతకమైన అరుదైన "ప్లాసెంటా పర్‌క్రెటా"తో గర్భాశయం చీలిక కేసుకు

**-విజయవంతంగా చికిత్స చేసిన యశోద హాస్పిటల్,మలక్ పేట్ వైద్యబృందం**




సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 22

"ప్లాసెంటా పర్‌క్రెటా" అనేది అత్యంత అరుదైన మరియు ప్రాణాపాయకరమైన గర్భధారణ సంబంధిత అత్యవసర వైద్య పరిస్థితి. ఈ వ్యాధిలో ప్లాసెంటా గర్భాశయ గోడను దాటి బయటకు పెరిగి గర్భాశయ చీలిక, తీవ్రమైన అంతర్గత రక్తస్రావం, హేమరేజిక్ షాక్, శ్వాసకోశ వైఫల్యం మరియు తల్లి ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంటుంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స, రక్త మార్పిడి, ఐసీయూ పర్యవేక్షణ మరియు బహుళ విభాగాల సమన్వయంతో చికిత్స ఎంతో కీలకం. ఇటీవల 28 వారాలు ౦ 6 రోజుల గర్భిణి అయిన 27 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి, గుండె దడ, వాంతుల భావన, తల తిరగడం మరియు శిశువు కదలికలు తగ్గిపోవడం వంటి సమస్యలతో మలక్ పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యవసరంగా చేరారు. ఆసుపత్రికి చేరేసరికి రోగి తీవ్ర రక్తపోటు పడిపోవడం (హేమరేజిక్ షాక్) మరియు శ్వాస సమస్యలతో ప్రమాదకర స్థితిలో ఉన్నారు. అత్యవసరంగా నిర్వహించిన సీటీ స్కాన్ మరియు ఇతర పరీక్షల్లో: ప్లాసెంటా పర్‌క్రెటా కారణంగా గర్భాశయ చీలిక పొత్తికడుపులో తీవ్రమైన అంతర్గత రక్తస్రావం (హీమోపెరిటోనియం) గర్భంలోని శిశువు మరణించడం భారీ రక్తనష్టం వల్ల హేమరేజిక్ షాక్ మరియు టైప్-1 రెస్పిరేటరీ ఫెయిల్యూర్ ఉన్నట్లు గుర్తించారు. అత్యాధునిక పరీక్షలు -- మల్టీడిసిప్లినరీ వైద్య చికిత్స డా. ఎం.వి. జ్యోత్స్న, కన్సల్టెంట్ అబ్‌స్ట్రీట్రీషియన్ ౘ గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్, అనస్తీషియా, జనరల్ మెడిసిన్, బ్లడ్ బ్యాంక్ నిపుణుల బృందం అత్యవసర చికిత్స ప్రారంభించింది.

రోగిని స్థిరపరచడానికి: ఐవీ ఫ్లూయిడ్స్ నోరాడ్రినలిన్ ఇన్ఫ్యూషన్ రక్తం మరియు రక్త ఉత్పత్తుల మార్పిడి ఐసీయూ పర్యవేక్షణ చేపట్టారు. తర్వాత అత్యవసరంగా: లాపరోటమీ ౦ మృత శిశు వు డెలివరీ ౦ సర్వికల్ సెర్క్లేజ్ తొలగింపు జనరల్ అనస్తీషియా క్రింద విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్సలో గుర్తించిన అంశాలు శస్త్రచికిత్స సమయంలో: సుమారు 2.5 నుంచి 3 లీటర్ల వరకు అంతర్గత రక్తస్రావం గర్భాశయం ఎడమ భాగంలో 4 ఐ 4 సెం.మీ చీలిక ఆ చీలిక ప్రాంతంలో ప్లాసెంటా గర్భాశయాన్ని దాటి అతుక్కుపోవడం తీవ్రమైన రక్తస్రావం గుర్తించారు. వైద్యులు గర్భాశయ చీలికను విజయవంతంగా మరమ్మతు చేసి రక్తస్రావాన్ని నియంత్రించారు. శస్త్రచికిత్స సమయంలో పి.ఆర్ బిసి, ఎఫ్ ఎఫ్ పీ మరియు ప్లేట్‌లెట్ యూనిట్లు కూడా అందించారు. చికిత్స మరియు ఆసుపత్రి పర్యవేక్షణ అత్యవసర ప్రసూతి మరియు క్రిటికల్ కేర్ చికిత్స వెంటనే ప్రారంభించారు. సీటీ స్కాన్ ద్వారా ప్లాసెంటా పర్‌క్రెటా మరియు గర్భాశయ చీలికను నిర్ధారించారు. హేమరేజిక్ షాక్ మరియు శ్వాస సమస్యలకు ఐసీయూలో చికిత్స అందించారు. అత్యవసర ప్రాణరక్షక శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. రక్త మార్పిడి మరియు రక్తపోటు స్థిరీకరణ చేపట్టారు. ఐవీ యాంటీబయోటిక్స్, ఆక్సిజన్ సపోర్ట్, నొప్పి నివారణ మందులు మరియు ఇతర సహాయక చికిత్స అందించారు.

శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో పర్యవేక్షించారు. రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నారు. అద్భుతమైన ఫలితం శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం మెరుగుపడింది. హేమరేజిక్ షాక్‌ను విజయవంతంగా నియంత్రించారు. భారీ అంతర్గత రక్తస్రావాన్ని అడ్డుకున్నారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరపడింది. శ్వాస సమస్యలు తగ్గాయి. శస్త్రచికిత్స అనంతర కోలిక సాఫీగా కొనసాగింది. రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు. వైద్యుల అభిప్రాయాలు "ప్లాసెంటా పర్‌క్రెటా వల్ల గర్భాశయ చీలిక ఏర్పడటం అత్యంత ప్రమాదకరమైన అత్యవసర పరిస్థితి. చికిత్స ఆలస్యం అయితే తల్లి ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది. ఇటువంటి సందర్భాల్లో తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స, రక్త మార్పిడి, ఐసీయూ పర్యవేక్షణ మరియు బహుళ విభాగాల సమన్వయంతో చికిత్స చాలా కీలకం."- డా. ఎం.వి. జ్యోత్స్న, కన్సల్టెంట్ ఒబెట్రీషియెన్ ౘ గైనకాలజిస్ట్ , యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్. "తీవ్ర రక్తస్రావం మరియు హేమరేజిక్ షాక్‌తో వచ్చే రోగులకు వెంటనే స్థిరీకరణ, ఐవీ ఫ్లూయిడ్స్, రక్త మార్పిడి, ఆక్సిజన్ సపోర్ట్, నిరంతర ఐసీయూ పర్యవేక్షణ అత్యంత కీలకం. శస్త్రచికిత్స ముందు మరియు తర్వాత క్రిటికల్ కేర్ నిర్వహణ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించింది." డా. కలాధర్ ఎస్, సీనియర్ కన్సల్టెంట్ ౘ హెచ్‌ఓడీ, క్రిటికల్ కేర్ మెడిసిన్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్. "అధిక రక్తస్రావంతో కూడిన హైరిస్క్ గర్భధారణ సమస్యల్లో ప్రారంభ దశలోనే సరైన వైద్య పరీక్షలు మరియు విభిన్న విభాగాల సమన్వయం చాలా అవసరం. మెటబాలిక్ అసమతుల్యతల సరిదిద్దడం, ఇన్ఫెక్షన్ పర్యవేక్షణ, సహాయక వైద్య చికిత్సల వల్ల రోగి కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయి."-- డా. గుత్తా శశిధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్.

**ఈ కేసు ప్రాధాన్యత ఈ కేసు ద్వారా:**

అరుదైన ప్రసూతి అత్యవసర పరిస్థితిని తొందరగా గుర్తించడం అధునాతన ఇమేజింగ్ ద్వారా సరైన నిర్ధారణ గర్భాశయ చీలిక మరియు భారీ రక్తస్రావాన్ని విజయవంతంగా నియంత్రించడం బహుళ విభాగాల సమన్వయంతో ప్రాణరక్షక చికిత్స అందించడం అత్యాధునిక ప్రసూతి మరియు క్రిటికల్ కేర్ సేవల ప్రాముఖ్యత ప్రతిఫలించాయి. యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ కేసు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక అత్యవసర ప్రసూతి చికిత్స, క్రిటికల్ కేర్ సదుపాయాలు, రక్త మార్పిడి సేవలు, శస్త్రచికిత్స నైపుణ్యం మరియు ఐసీయూ పర్యవేక్షణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్లాసెంటా పర్‌క్రెటా వంటి అత్యంత క్లిష్ట మరియు ప్రాణాపాయకర పరిస్థితిని సమయానికి గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం ఆసుపత్రి నైపుణ్యానికి నిదర్శనం. ఆధునిక సాంకేతిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యవసర వైద్య సేవలు మరియు సమగ్ర పోస్ట్-ఆపరేటివ్ పర్యవేక్షణ రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషించాయి. యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు ఆధారపూర్వక వైద్య విధానాలతో హై రిస్క్ గర్భధారణలు మరియు క్లిష్ట అత్యవసర పరిస్థితులకు అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్ డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో సురక్షితమైన, నాణ్యమైన మరియు సమయోచిత వైద్య సేవలను అందించడంలో తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు

ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378

# సీఎం రిలీఫ్ ఫండ్ ను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 22.

గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలలోని వివిధ గ్రామాలకు 109 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో(లక్కారం) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డులో ఓపెన్ డ్రైనేజ్ పై కప్పును వేయించిన వార్డ్ కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్,మే 22.

చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డులో ఓపెన్ డ్రైనేజీ ఉండగా ప్రజలకి ఇబ్బంది కలగకుండా దానిపై కప్పు వేయడం జరిగింది ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మరియు మున్సిపల్ చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ గారి సహకారంతో డ్రైనేజ్ పై సిమెంట్ కప్పు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ కో ఆప్షన్ సభ్యులు సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్ ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మండలోజు శ్రీధర్ చారి, జోర్రిగల ఎల్లేష్,రాజాపేట శివ చారి,వర్కల శివ, జో?రిగల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్



సామాజిక తెలంగాణ మే 22 వనపర్తి నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి.

ఎర్రటి ఎండలో 4గంటల పాటు రైతులు రోడ్డుపై బైఠాయింపు. ఉమ్మడి గోపాల్ పేట రైతుల హరిగోస,వేదన. రైతుల ధర్నాకు సంఘీభావం తెలిపిన జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్. ఉమ్మడి గోపాల్ పేట రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన వరి,మక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దాదాపు 4గంటల పాటు ఎర్రటి ఎండలో ధాన్యం రోడ్డుపై పారబోసి ధర్నాకి దిగారు. ధాన్యాన్ని తరుగు లేకుండా తడిసిన ధాన్యాని కూడా ప్రతి గింజతో సహా కొనుగోలు చేయాలని డిమాండ్. రైతులకు సంఘీభావం తెలిపిన జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ రైతులు ఉసురు పోసుకున్న రేవంత్ ప్రభుత్వం ఆగం కాక తప్పదు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల కన్నీటితో తమ పంట తగలబెట్టుకుంటే ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు. అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్ల పాలు అవుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సహించరానిది అని దుయ్యబట్టారు. జిల్లా కలెక్టర్ వచ్చి మాకు హామీ ఇచ్చేదాకా ధర్నా విరమించమని రైతులు పట్టు బట్టారు. రైతుల ధర్నాకు అశోక్ చివరిదాకా ఉండి సంఘీభాం తెలిపారు. ఈ కార్యక్రమములో రమేష్ మాజీ సర్పంచ్, చంద్రశేఖర్ ,మన్నే నాయక్, రాజేష్, నరసింహ, తదితరులు ఉన్నారు.

# నవజాత శిశువుకు ప్రాణం పోసిన 108 సిబ్బంది

మక్తల్ మే 22 (సామాజిక తెలంగాణ)

ధన్వాడ108 అంబులెన్స్ లో ప్రసవించిన మహిళ సిపిఆర్ టెక్నిక్ సహాయంతో పసిపాప ప్రాణాన్ని రక్షించారు మాతా శిశు అంబులెన్స్ లో వెంటిలేటర్ సహాయంతో మహబూబ్నగర్ కు జిల్లా ఆసుపత్రికి తరలింపు 108 సిబ్బందిని అభినందించిన జిల్లా మేనేజర్ సునీల్ కుమార్ నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని జయశ్రీ తన రెండో కాన్పు నిమిత్తం దగ్గరలో ఉన్న ధన్వాడ ప్రభుత్వాసుపత్రికి చేరుకుంది, అక్కడ వైద్యులు పరీక్షించి తనకు నెలలు నిండకముందే నొప్పులు ఎక్కువ కావడంతో హుటా హుటిన దగ్గరలో ఉన్న నారాయణపేట జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో రిఫర్ చేశారు సమాచారం అందుకున్న సిబ్బంది తక్షణమే ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యలో చిన్న జట్రం దగ్గర మహిళా అంబులెన్స్ లోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది అప్పుడే పుట్టిన మగ శిశువు పుట్టగానే ఏడవకపోవడం కదలికలు లేకపోవడం గమనించిన ఈఎంటి భరత్ వెంటనే సిపిఆర్ టెక్నిక్స్ సాయంతో ప్రథమ చికిత్స చేస్తూ ఊపిరి పోశాడు వెంటనే తల్లి బిడ్డను



నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు అక్కడ డాక్టర్ మహేందర్ గారు పరీక్షించి శిశు పుట్టగానే ఏడవకపోవడం మరియు బరువు తక్కువగా ఉండడం మరియు అత్యవసరం వైద్యం నిమిత్తం కొరకు నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో ఉండే ఉచిత మాత శిశు 108అంబులెన్స్ లో



వెంటిలేటర్ సహాయంతో మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం పంపించారు, ఈ సందర్భంగా అత్యవసర సమయంలో ఆపద్బాంధవులుగా అపర సంజీవని లాగా సేవలు చేస్తున్న 108 సిబ్బందిని ఈఎంటి భరత్ పైలట్ వెంకటేష్ లను జిల్లా ఆస్పత్రి వైద్యులు మరియు పేషెంట్ బంధువులు అభినందించారు

# పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



మందమర్రి మే 22: (సామాజిక తెలంగాణ): తీవ్రమైన ఎండలు వేడి నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మందమర్రి మార్కెట్ ఏరియాలోని ఏటు జెడ్ ఎలక్ట్రికల్ షాప్‌కు చెందిన యజమాని తాడికొండ లూథర్ తమ్ముడు బెంజిమెన్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆంధ్ర బ్యాంక్ ఏటీఎం సమీపంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పుట్టినరోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్, ట్రెజరర్ కదలి శ్రీనివాసరావు, జమల్పురి నర్సోజి, డాక్టర్ కట్ల శ్రీనివాస్‌రావు, మాదిరెడ్డి సుకుమార్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల పెంపు నిర్ణయానికి ఐఎన్టియుసి హర్షం

**-కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేసిందన్న కాంపెల్లి సమ్మయ్య**



మందమర్రి మే 22: (సామాజిక తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, సంస్థలు, సేవారంగాల్లో పనిచేస్తున్న సుమారు 1,11,56,204 మంది కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాల సమగ్ర సవరణ జరగకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుంచే కార్మికుల వేతనాల పెంపు కోసం కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వం, మంత్రులు, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి కార్మికులకు న్యాయం జరిగేలా నివేదికలు, సూచనలు సమర్పించిన ఫలితంగానే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి తదితరులకు కార్మిక లోకం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, కేకే-5 పిట్ కార్యదర్శి బీమరపు సదయ్య, కాసిపేట-2 పిట్ కార్యదర్శి కారుకురి తిరుపతి, నాయకులు హనుమాండ్ల రాజేంద్ర ప్రసాద్, కృష్ణమోహన్, జి. తిరుపతి, వంశీ, హరీష్, దిలీప్, శ్రావణ్ తదితరులు, పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామికి రుణపడి ఉంటాం

**-సింగరేణి ప్రైవేట్ ఎస్ డ పి.సి ఉద్యోగులు**



మందమర్రి మే 23: (సామాజిక తెలంగాణ): మందమర్రి ఎస్‌డపీసీ కార్యాలయంలో పనిచేస్తున్న 213 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను కాంట్రాక్టర్ కాలపరిమితి ముగియడంతో తొలగించగా, వారి సమస్యలను రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి సింగరేణి అధికారులతో మాట్లాడడంతో, నూతన టెండర్ విధానం ద్వారా మరో ఐదు రోజుల్లో ఉద్యోగాల్లోకి తీసుకునే ప్రక్రియ ప్రారంభమైనట్లు గార్డులు తెలిపారు. తమ కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి చిత్రపటానికి మందమర్రి ప్రెస్ క్లబ్‌లో పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, జావీద్, ఈసాక్‌తో పాటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**- పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కే. శ్రీనివాసు నాయక్.**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం న్యూస్, మే 22 గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల గారి సిఫారసుతో మండలానికి మంజూరు అయిన రూపాయలు 80 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యపరంగా వైద్య పరంగా ఎంతో ఉపయోగ పడుతుందని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సామాజిక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి తెలంగాణ ప్రజలకు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారి నియంతృత్వంలో మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటొతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందు గుల బాలకృష్ణ, కరెంటోతు బిక్షపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కురుమిద్ద గోపాలు, చుక్క స్వామి, బాలగోని మల్లేష్ గౌడ్, ఈద శంకరయ్య, పానుగోతు బాలు నాయక్, వద్య శంకర్ నాయక్, సరిపల్లి సత్యనారాయణ. బద్దుల యాదగిరి, సిరి పంగి బాలకృష్ణ, కురుమిద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటల వ్యర్థాలు, వరి కొయ్యలను కాల్చవద్దు







**- ఘనంగా జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం ...**

**-మండలంలో సమర్థవంతంగా ఏవో తాజుద్దీన్ పనితీరు**

తల్లాడ మే 22, సామాజిక తెలంగాణ న్యూస్... తల్లాడ మండలం రామానుజవరం క్లస్టర్ పరిధి, పినపాక రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఇన్‌చార్జి శాస్త్రవేత్తలు డా. బి జాంబుమ్మ, మరియు డా. ఆర్ శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి డా. ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, భూసారాన్ని పెంచుకోవాలని, అవసరం మేరకే రసాయనాలను వాడాలని, సేంద్రియ వ్యవసాయం చేసుకోవాలని, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి ఆదా చర్యలను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పంట మార్పిడి పద్ధతులను అనుసరించి అధిక ఆదాయాన్ని పొందాలని మరియు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగు చేయాలని వరి కొయ్యలు మరియు మొక్క జొన్న పంట అవశేషాలని తగలబెట్టకుండా భూమిలో కలియదున్నుకోవాలని రైతులు వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే నష్టాలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. బి జాంబుమ్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు యాంత్రీకరణ వైపు వెళ్లాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులను సాధించాలని కోరారు. మండలంలో వ్యవసాయ విప్లవం జరుగుతున్నట్లు అనిపిస్తుందని ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో రైతుని మంచి పరిజ్ఞానంతో నడిపిస్తున్నారని ప్రతి చోట ఏవో సూచనలు సలహాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు అర్థమవుతుందని ఈ సందర్భంగా ఏవో తాజుద్దీన్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం. శ్రీనివాసరావు, ఏవో తాజుద్దీన్, ఉపాధ్యాయులు ఎస్‌కే. జాన్ పాషా, మండల వ్యవసాయ విస్తరణాధికారి జి. శివకుమార్, నాయకులు ఎరువ గోపాలరావు, ఆళ్ళ శ్రీను, అమరం రాము, నర్వనేని శ్రీనివాసరావు పాల్గొని రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమం రైతుల విశేష స్పందన మధ్య ఘనంగా ముగిసింది.

# జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా భూమాత సేవలో

**-సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు**



హైదరాబాద్, మే 22, సామాజిక తెలంగాణ:- ప్రతి సంవత్సరం మే 22వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2026 థీమ్ ప్రపంచ ప్రభావం కోసం స్థానికంగా వ్యవహరించడం (యాక్టింగ్ లోకల్లీ ఫర్ గ్లోబల్ ఇంపాక్ట్). చిన్న స్థాయిలో మనం చేసే ప్రతి చిన్న స్థానిక చర్య (లోకల్ ఆక్షన్) భూమిపై పర్యావరణ పరిరక్షణకు మరియు ప్రపంచ స్థాయి మార్పులకు (గ్లోబల్ ఇంపాక్ట్) ఎంతగానో దోహదపడుతుందని ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటడం, మొక్కలకు నీళ్ళు పోయడం, పక్షులకు నీళ్ళు పెట్టడం జరిగిందని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్యం అంటే సమగ్రంగా చెప్పాలంటే పేడ లోని పురుగు నుండి మేడ లోని మనిషి వరకు అందరికీ సమానమైన హక్కును ఈ భూమాత కల్పించింది కావున ప్రతి జీవి ఈ ఇప్పుడు మీపై ఆశ్రమాన్ని పొంది అంతరించిపోతుంది ఈ మధ్యకాలంలో భూమాత రుణం తీర్చుకునేందుకు ప్రతి ప్రాణి కృషి చేస్తుంది ఏ విధంగా భూమికి ఏ జీవి మేలు చేస్తుందో మానవుడికి చాలా బాగా తెలుసు కానీ తను ఏం చేస్తున్నాడో ఏం చేయగలడో ఎంత చేయగలడో అంత వరకు భూమాత మేలు కోరి కాదు తన జీవనశైలి సవ్యంగా సాగేందుకు కొంత కృషి చేస్తే భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారమి అవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, టి శివకృష్ణ, నీలం సురేష్, మాధవి, మమత, రామచంద్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజల కోసమే ఉద్భవించిన పార్టీ టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన)

**-షాద్ నగర్ గడ్డపై ఘనంగా జెండా పండుగ కార్యక్రమం**
**- నెల రోజుల పాటు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు**
**- తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ -ప్రజలను జాగృతం చేసిన ఉద్యమ నాయకురాలు చేసిన కవిత**
**-రాబోయే రోజుల్లో కవితమ్మ సీఎం కావడం ఖాయం నియోజకవర్గ**
**-ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ**
**- ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అబ్జర్వర్ శ్రీనివాసరావు, నేత విష్ణుమూర్తి**




షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ)మే 22: తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, ప్రజల కోసమే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఉద్భవించిందని ఆ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ అన్నారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు.. మే 20 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న జెండా పండుగ కార్యక్రమాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన టీఆర్ఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ తాండ్ర శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ ఇంచార్జ్ విష్ణుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీమల రమేష్ కురుమ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రస్తుతం మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పును తీసుకువచ్చే సత్తా కేవలం కల్వకుంట్ల కవితకే సాధ్యమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో కొత్త తరానికి, సామాన్య కార్యకర్తలకు అవకాశం కల్పిస్తున్న కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాబోయే రోజుల్లో ఆమె తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు కోట్లాది రూపాయలు ఉంటేనే ఎమ్మెల్యేగా పోటీ చేసే దుర్భర పరిస్థితి రాజకీయాల్లో నెలకొందని, కానీ కవిత మాత్రం నవతరానికి, యువతకు పెద్దపీట వేస్తూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నదే కవిత ఆశయమని రమేష్ పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీలకు 42 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా ఆమె పోరాడుతున్నారన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావడాన్ని జీర్ణించుకోలేని శక్తులకు కనువింపు కలిగేలా.. జయలలిత, మాయావతి, మమతా బెనర్జీ తరహాలో కవిత ఒక ఉప్పెనలా దూసుకొస్తున్నారని అభివర్ణించారు. కవిత ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి చేరవేసేందుకే ఈ నెల రోజుల జెండా పండుగ కార్యక్రమాన్ని రూపకల్పన చేశామని ఆయన వెల్లడించారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగరేసి, గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ఇందుకోసం కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రంగన్న గౌడ్, జెపి శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చటన్ పల్లి ఆంజనేయులు, వెంకటయ్య, రాజు నాయక్, మాజీ సర్పంచ్ దుర్గమ్మ, మహిళా నాయకురాళ్లు ఎన్. ప్రవీణ, ఇంద్రజ, సుమ సునీత, అర్చన, ప్రమీల తదితర పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

**- చీపురు పట్టిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు**



షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ) మే 22: రోడ్లను శుభ్రపరుస్తూ.. చీపురులు పట్టి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు రోడ్లన్నీ శుభ్రంగా ఊడ్చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపల్ పాలకవర్గం వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు పెంటయ్య,, మురళీమోహన్, దిలీప్, చందు లాల్, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది వార్డు ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి గారి పై అసత్య ప్రచారాలు మానుకోవాలి: పెద్దగోని మౌనిక గౌడ్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 22 మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు .నిజాయతీ గల నాయకత్వంలో పనిచేస్తున్నా పబ్బు రాజు గౌడ్ మంచికి మారు పేరు గా వున్న ఒక బీసీ నాయకుడు కష్టపడి ఎదుగుతుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలే పరమావధిగా మారాయని, అందుకే ప్రతి విషయాన్నీ అదే కోణంలో చూస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము నిజాయతీ గల నాయకత్వంలో పనిచేస్తున్నామని, మునుగోడు నియోజకవర్గంలో అవినీతికి తావులేదని స్పష్టం చేశారు. ఇంకా సోషల్ మీడియా, పింక్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మౌనిక గౌడ్ హెచ్చరించారు .

# గిరిజనుల హక్కులు రక్షించాల్సిన అధికారులే రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ముల్లంగిస్తున్నారు

**-ఏజెన్సీ లో పిసా చట్టాన్ని అమలు చేయకుండా గ్రామ సభ తీర్మానం లేకుండా మద్యం దుకాణాలు విక్రయాలు**
**-ఏజెన్సీలో పిసా చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజనుల అభివృద్ధి పనులును గ్రామసభ ఆమోదం లేకుండా నిర్వహిస్తున్నారు**

ఏన్కూర్ (ఖమ్మం ప్రతినిధిబ్యూరో జె నరేష్) మే 23 (సామాజిక తెలంగాణ న్యూస్) షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనుల అభవృద్ధి మరియు వారి హక్కుల పరిరక్షణ కై భారత పార్లమెంట్ గిరిజనుల స్వయం పాలన మరియు అధికార వికెంద్రికరణ కొరకు 73 వ రాజ్యాంగ సవరణ చేసి ఏజెన్సీ PESA చట్టం 1996, ని ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతం లో PESA చట్టం ప్రకారం ఎలాంటి అభివృద్ధి పనులు చెయాలన్న గ్రామ సభ నిర్వహించి ముందస్తు గ్రామ సభ ఆమోదం(ఆ గ్రామ ప్రజల ఆమోదం )తో గ్రామ పైంచాయతీ తీర్మానం చేసి ఆ పని మొదలు పెట్టాలి. ఆ తీర్మానం కాపీ ని మండల పరిషత్ కు


TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
NOTICE
Case No.3551/SIC-PVSR/2026 Date:16-05-2026
Whereas Sri AREM RAMAIAH has filed an appeal U/s 19(3) of the RTI Act, 2005 before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on the 11th day of June, 2026 at 10.00 a.m.
A. The Respondents are hereby directed to appear in person before the Commission in Room No. 204 at Second floor at 10.00 a.m. on the 11th day of June, 2026 along with written affidavits containing:
B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:
(iii) The Appellant should bring with him all the connected records, such as, 6(1) application, 19(1) application, copy of the information furnished by the PIO, if any, etc.
All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.
Given under the seal of the Telangana Information Commission on this, the 16th day of May, 2026.
// BY ORDER //
To
Appellant: Sri AREM RAMAIAH, Enkoor Mdl. - 507 168, Khammam District.
Respondent: 1) The Public Information Officer (U/RTI Act,2005) O/o. the Mandal Parishad Development Officer, MPP, Enkoor Mandal, Khammam District.
2) The First Appellate Authority (U/RTI Act, 2005) O/o. the Mandal Parishad Development Officer, MPP, Enkoor Mandal, Khammam District.
Note: In case the 6(1) application was transferred to some other PIO U/s. 6(3) of RTI Act, a copy of this notice should be transmitted by the PIO mentioned above, to the deemed PIO to also attend the hearing in the Commission on the said date and time.

మరియు జిల్లా కలెక్టర్ కి పంపాలి. ఇలాంటి పాలన వ్యవస్థ ను తుంగలో తొక్కి కొందరు ఇంజనీరింగ్ అధికారులు, excise అధికారులు వారి స్వార్థం కోసం కాంట్రసక్టర్ల తో కుమ్మకై పంచాయతీ రాజ్ వ్యవస్థ నే నాశనం చేస్తున్నారు. ఉదాహరనికి ఏన్కూర్ మండలం లో మద్యం దుకాణాలు గ్రామ సభ ఆమోదం లేకుండ అక్రమ వ్యాపారాలు సాగుతున్నాయి. రోడ్లు, భావనలు, చెకడమ్స్ , ఇందిరమ్మ ఇల్లు మరియు ఇతర ప్రాజెక్ట్స్ గ్రామ సభ ఆమోదం లేకుండానే జరుగుతున్నాయి. దీనిపై RTI ద్వారా గ్రామ సభ ఆమోదం సర్టిఫికెటని ఏన్కూర్ మండల పరిషత్ ని కోరగా వారు 30 రోజుల సమయం లో స్పందించ లేదు. తదుపరి నేను సమాచార హక్కు కమిషన్ కు అప్పీల్ చేసినను దానిపై మండల పరిషత్ అధికారులకు విచారణ కొరకు జూన్ 14వ తేదిన హైదరాబాద్ కమీషనర్ ముందు హాజరు కావాలని ఈ రోజు నోటీసు ఇవ్వబడినది. అధికారులైన ఈవో జిల్లా కలెక్టర్ కూడా ఏజెన్సీలో పిసా చట్టాన్ని అమలు చేయకుండానే పక్కాగా అమలు చేస్తున్నామని జాతీయ కమిషన్ కు రిపోర్టు పంపినారు గిరిజనుల హక్కులను రక్షించాల్సిన వారే రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ముల్లంగిస్తున్నారు ఏజెన్సీ ఏరియాలో గిరిజనుల చట్టాలను కాలరాస్తున్న వారిపై చర్యలు తీసుకొని పిసా చట్టం అమలు చేసి గ్రామసభ తీర్మానాల ద్వారా గిరిజన ప్రజల చట్టాలు హక్కులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

# దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను కోరుతూ

**-తల్లాడలో వివోఏలు మహా శాంతి నిరవధిక సమ్మె**
**సమస్య సాల్వ్ అయ్యేవరకు**
**-సమ్మె కొనసాగుతూనే ఉంటుంది-వీఏవోలు.**



తల్లాడ మే 22,సామాజిక తెలంగాణ న్యూస్.. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వివోలకు కనీస వేతనం చెల్లించాలని,ఆరోగ్య భీమా,సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలన్నీ సత్వరమే అమలు చేయాలని కోరుతూ తల్లాడ వివవో సంఘం ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సమీపంలో ఎమ్మార్వో కార్యాలయం పంచాయతీ కాంప్లెక్స్ ఎదురుగా మహా శాంతియుత నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ సంబంధిత ప్రతి పనిని మాతో చేయించుకుంటూ పనికి తగిన పారితోషకం ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తుంది, చాలీ,చాలని జీతాలతో కుటుంబ పోషణ గడవక అప్పులతో కుటుంబ పోషణ కొనసాగిస్తున్నామని వారు ఆవేదన చెందారు.ప్రభుత్వం మా శ్రమను గుర్తించి కనీస వేతన చట్టం ప్రకారం పనికి తగ్గ వేతనాన్ని పొందే వరకు ఈ సమ్మె కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. అంతేకాకుండా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రతి సమస్య సాల్వ్ అయ్యేవరకు మా సమ్మె ఆగదని వారు పత్రిక విలేకరులకు ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వీఎవోలు పాల్గొని తమ నిరసన తెలియజేశారు. ప్రభుత్వం మా శ్రమను గుర్తించి శ్రమకు తగ్గ వేతనం ఇచ్చి మా కుటుంబాలను ఆదుకుంటారని,ఆ నమ్మకం మాలో ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు .

# దివ్యాంగులకు ఉచిత మూడు చక్రాలు స్కూటీలు అందించిన - మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ మే 22 (సామాజిక తెలంగాణ) నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా 34 రేట్రో ఫిట్టెడ్ఓటర్ వేహకల్స్ 9 బ్యాటరీ వీల్ చైర్స్, 8 లాప్ టాప్ ట్రై సైకిల్స్ ను రాష్ట్ర క్రీడా పాడి పరిశ్రమాభివృద్ధి పశు సంవర్ధక యువజన సేవలు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్ స్థాల్లో మంత్రి చేప ఫ్రై తిని రుచి చూశారు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన స్థాల్ ను పరిశీలించి పామాయిల్ సాగు గురించి తెలుసుకున్నారు ప్రతి మండలంలో పామ్ ఆయిల్ కొనుగోలు కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆ అధికారులకు మంత్రి ఆదేశించారు ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్



వాకిటి మానస హనుమంతు నారాయణ పేట జిల్లా కలెక్టర్ ప్రియాంక అడిషనల్ కలెక్టర్ శ్రీధర్ వివిధ ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తిప్పర్తి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం కారు-బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



**తిప్పర్తి, మే 22:సామాజిక తెలంగాణ** మండల పరిధిలోని ఇండ్లూర్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వల్లలా సైదులు, పోలరాజ్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ప్రయాణిస్తుండగా, ఇండ్లూర్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు వారిని బలంగా ఢీకొట్టింది ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వల్లలా సైదులు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించారు సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం సైదులును నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కార్మికుల వేతనాల పెంపుపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం



**మందమర్రి మే 22 (సామాజిక తెలంగాణ):**
తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలను పెంచిన సందర్భంగా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొత్తుకు సుదర్శన్,బండి సదానందం యాదవ్,మాజీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి గోపతి భానేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, మంకు రమేష్,ఎండి జిమెల్, వీరన్న,శంకర్,సుకూర్, విజయ్,రమేష్, రాయబారపు కిరణ్, ముడారపు శేఖర్, శశిధర్, మహిళ నాయకురాలు, తదితరులు, పాల్గొన్నారు .

# పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించిన పదహారవ వార్డు

**-కౌన్సిలర్ గీతవనజాక్షి**



**మొయినాబాద్ -సామాజిక తెలంగాణ. మే 23,**
మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ని పెద్ద మంగళారం 16వ వార్డ్ కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి సంజీవరావు తన వార్డులోని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా, ఆరోగ్యంగా ఉండాలని దృక్పథంతో పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్రటరీ జమి హైమాద్, నాయకులు సంజీవ రావు, పారిశుద్ధ కార్మికులు, ఇతరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-ప్రభుత్వం స్పందించాలి : జెన్నపల్లి పద్మకృష్ణ**

**మహేశ్వరం, మే 22 సామాజిక తెలంగాణ.**
మహేశ్వరం మండల కేంద్రంలో ఐకెపి వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు జరిగిన ధర్నాకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించిన మాణిక్యమ్మగూడ సర్పంచ్, తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ, "వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు.వివోఏలకు కనీస వేతనం రూ.20,000 పెంచాలని, సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్సీ పాలసీ వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి పని భారం తగ్గించాలని కోరారు. అదేవిధంగా సీసీ పదోన్నతులు, రూ.20 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని సూచించారు."సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని హెచ్చరించారు.ఈ ధర్నాలో వివోఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**-జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**



**మంచిర్యాల మే 22, (సామాజిక తెలంగాణ):**
2026-27 విద్యా సంవత్సరానికి గాను కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 తరగతి వార్షిక పరీక్షలలో 7.0 సి జీ.పి.ఎ. ఆపై మార్కులు సాధించి కార్పొరేట్ (ఇంటర్) కళాశాలలలో ప్రవేశం పొందగోరు జిల్లాకు చెందిన ఎస్. సి. ఎస్.టి. బి.సి. మైనారిటీ,దివ్యాంగ విద్యార్థులు ఆన్ లైన్ లో ఙషఙ్.వశ్రీఖఅ-స్తుఋఖువజూఖుం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో ఈనెల 20వ తేదీ నుండి జూన్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతి మెరిట్ ఆధారంగా సి.జి.జి. ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మీ- సేవ నుండి పొందిన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మొబైల్ నెంబర్, ఈ -మెయిల్ ఐడి, 10వ తరగతిలో 7, ఆపైన గ్రేడ్ పాయింట్ (400 పైన) మార్కులు కలిగిన విద్యార్థులు మార్కుల మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బి.ఎ. ఎస్./ హెచ్.పి.ఎస్. విద్యార్థులు పాఠశాల/ సంబంధిత జిల్లా అధికారి ద్వారా మ్యాపింగ్ చేసుకోవాలని, సి.బి.ఎస్.సి. విద్యార్థులు జిల్లా అధికారి ద్వారా 10వ తరగతి వివరాలు నమోదు చేసుకోవాలని, సర్టిఫికెట్ (4వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలంగాణలో చదివి ఉండాలి), వసతి గృహ బోనఫైడ్ సర్టిఫికెట్ (ప్రభుత్వ ఎస్. సి./ ఎస్.టి./ బి.సి. వసతి గృహ విద్యార్థులు మాత్రమే) కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందించడమే లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**



**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్)మే-22**
ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమర్థవంతంగా జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సభ శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ మొత్తం 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా 10 అంశాలతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అధికారులు ప్రతి గ్రామం పర్యటించి ప్రజలతో మమేకమయ్యారని, వారి సమస్యలు తెలుసుకున్నారని,అవసరాలను గుర్తించారని పేర్కొన్నారు.గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు,అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శిక్షణ,సంక్షేమం,అవగాహన సదస్సులు వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యలను తెలుసుకున్నారని, వాటి పరిష్కారానికి ప్రణాళికతో ముందుకు వెళ్తామని వివరించారు.అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు ,ప్రజా అవసరాలను గుర్తించామని తెలిపారు. ప్రతి చివరి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేవరకు తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. -నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.అందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. గ్రామస్థాయిలో అభివృద్ధి పనులకునిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం అభివృద్ధిని ప్రోత్సహించాలని అన్నారు. -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం చైతన్య పరచడం,భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి కార్యక్రమాల దృశ్య ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు ,మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అధికారులు ప్రజలతో మమేకమై అనేక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించారని అన్నారు .మరిన్ని పెండింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. -పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించామని అన్నారు.సుమారు 1500 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి 500 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. -మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ 66 డివిజన్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం ద్వారా సానిటేషన్ ని మెరుగుపరిచామని తెలిపారు. రానున్న రోజుల్లో కొత్తగా నగరంలో కలిసిన పరిసర ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెడతామని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, కార్పొరేటర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


# టి.బి. ఉచిత ఛాతీ ఎక్స్‌రే క్యాంపు విజయవంతం



**ఎలికట్ట, మే 21 :సామాజిక తెలంగాణ.**
రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి ఆదేశాల మేరకు, జిల్లా టి.బి. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పాపారావు సూచనలతో, చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎలికట్ట గ్రామంలో శుక్రవారం టి.బి. (క్షయవ్యాధి) ఉచిత ఛాతీ ఎక్స్‌రే క్యాంపు నిర్వహించారు.ఎమ్.ఎల్. హెచ్.పి. వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ప్రజలకు అవగాహన కల్పించారు. "టి.బి. అంటే క్షయవ్యాధి. ఇది మైకో బ్యాక్టీరియం ట్యూబర్క్లోసిస్ వల్ల వస్తుంది. సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, కఫంలో రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటాయి. సరైన చికిత్సతో పూర్తిగా నయం అవుతుంది" అని వివరించారు.ఈ క్యాంపులో 41 మంది ఎక్స్‌రే పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ సర్పంచ్ నవకిరణ్ణి మాట్లాడుతూ, "గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. పరిశుభ్రత, పోషకాహారం, గాలి--వెలుతురు ఉన్న గదులు టి.బి. నివారణకు అవసరం" అని సూచించారు.కార్యక్రమంలో రేడియోగ్రాఫర్ జహిందర్, టి.బి. సూపర్వైజర్ రవికుమార్, గ్రామ సెక్రటరీ తేజస్విని, ఏ.ఎన్.ఎమ్‌లు సుమతమ్మ, సుజాత, పుష్పలత, ఆశా వర్కర్లు హైమావతి, లలిత, సుమలత, యాదమ్మ, సక్కుబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల గోస

**-ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి : కప్పాటి పాండురంగారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా, మే 21 :సామాజిక తెలంగాణ.**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి దారుణంగా ఉందని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, టీఆర్ఎస్ నాయకుడు కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు.రైతులు తరలించిన ధాన్యంలో 50% కూడా కొనుగోలు చేయలేదని, నాణ్యతా ప్రమాణాల పేరుతో క్వింటాలుకు 5--8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు.ధాన్యం విక్రయించినా రైతు ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం నెలకొంది. దీంతో తదుపరి సాగుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సన్న వరి పండించే రైతులకు క్వింటాకు రూ.500 అదనపు బోనస్‌ను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని, గన్నీ బ్యాగులు సరిపడా అందించాలని, తేమ శాతం పేరుతో వేధించే మిల్లర్లు--అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, రైతుల కష్టాలను గుర్తించి ధాన్యం కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలను తీవ్రతరం చేస్తాం" అని హెచ్చరించారు.

# ‘తరుగు’ పేరిట రైతులను నిలువు దోపిడీ చేయొద్దు

**-ప్రభుత్వం వెంటనే స్పందించాలి**
**పల్లా ప్రవీణ్ రెడ్డి**



దేవరకొండ, మే 22 సామాజిక తెలంగాణ.
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ‘తరుగు’ పేరిట రైతులను నిలువు దోపిడీ చేయొద్దని పిఏసియస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పిలుపు మేరకు శుక్రవారం కొండభీమనపల్లి కొనుగోలు కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయి. ధాన్యం తరలించేందుకు సరిపడా లారీలు లేక వడ్లు రోజుల తరబడి పేరుకుపోతున్నాయి. తేమ, నాణ్యత పేరుతో అనవసర కోతలు విధిస్తున్నారు. పేరుకే కేంద్రాలు ప్రారంభించారని, కానీ ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదు” అని విమర్శించారు.రైతులు ఎండలో, వర్షంలో రోజులు తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని, అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోతున్నా రక్షణ చర్యలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.“అన్ని కేంద్రాల్లో పారదర్శకంగా కాంటాలు జరగాలి. సరిపడా లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే తరలించాలి. రైతుల వడ్లలో అన్యాయ కోతలు నిలిపివేయాలి. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలి” అని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచులు పల్లా శ్రీకాంత్ రెడ్డి, ఆడరాపు హరికృష్ణ, తోటకూరి వెంకటయ్య, ఉపసర్పంచ్ కడారి సైదులు, ఇతరులు ముదిగొండ సంజీవ, అప్పనాల తిరుమల్, గుండాల వెంకట్, ఇటుకల రాజు, బొడ్డుపల్లి ఏడుకొండల, కడారి అచ్చయ్య, జక్కుల అంజి, కడారి శ్రీను, జబ్బు ఉమ్మయ్య పాల్గొన్నారు .

# డిండి వ్యవసాయ మార్కెట్‌లో తడిసి ముద్దవుతున్న పంట

**- కన్నీరు పెడుతున్న రైతన్నలు.**
**-డిండి మండల భారాస మాజీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు.**




దేవరకొండ మే 22.సామాజిక తెలంగాణ.
బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు నల్గొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ ఆదేశం మేరకు డిండి మండలం కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర రావు స్థానిక మార్కెట్ యార్డ్ ను సందర్శించటం జరిగింది ఈ సందర్భంగా డిండి లో గల స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు, రవాణా ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ అధికారుల నిర్లక్ష్యం, రవాణా కాంట్రాక్టర్ల ఉదాసీనత వల్లే ఈ పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనిఅన్నారు. మార్కెట్ యార్డులో ఓపెన్ ప్లాట్‌ఫారాలపై ఉన్న వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. సరైన తార్పాలిన్లు (కవర్లు) అందుబాటులో లేకపోవడం, ఎగుమతి వేగంగా జరగకపోవడంతో రైతులు కళ్లముందే తమ పంట నీటిపాలు కావడం చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. తడిసిన ధాన్యానికి రంగు మారి, మొలకలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు..పదుల సంఖ్యలో లారీల ధాన్యం వస్తున్నవి రెండే ప్రస్తుతం డిండి మార్కెట్ యార్డులో దాదాపు 30 లారీలకు సరిపడా భారీ మొత్తంలో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. రోజురోజుకూ రైతులు తెస్తున్న ధాన్యంతో మార్కెట్ కిక్కిరిసిపోతోంది. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం ఉన్నప్పటికీ, ఇక్కడి నుండి కేవలం రోజుకు 2 లేదా 3 లారీలలో మాత్రమే ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు న్యాయం చేయాలి అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం లో మాధవరం శ్రీనివాస రావు, సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బలముల తిరుపతయ్య,తండు చంద్రయ్య గౌడ్, యండిరషీద్, గుర్రం సురేష్,సీమర్ల మల్లయ్య,మూడవత్ భాస్కర్,మల్లేపాకుల జయవర్ధన్, ఎండీ బాసీత్,గద్దర్ శ్రీను, తండు శ్రీనయ్య, పేట వెంకటయ్య, అంకల్,సభవాట్ రాములు ,కాసుల శ్రీను,జరుపుల భాస్కర్, రామావత్ బాలు, రామావత్ ధన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

**-కాంగ్రెస్ పాలన రైతు వ్యతిరేకం : టివిఎన్ రెడ్డి**



దేవరకొండ, మే 22 సామాజిక తెలంగాణ.
వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు కమలాపురం కొనుగోలు కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “కళ్లాల్లో ధాన్యం కొనుగోలు సరిగా జరగక రైతుల కళ్లల్లో కన్నీరు ఆగడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతులను మోసం చేశాయి. రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంది. రైతు వ్యతిరేక పాలనకు ప్రజలే సమాధానం చెబుతారు” అని హెచ్చరించారు.“రైతుల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, రేపాని ఇద్దయ్య, జైహింద్ రెడ్డి, యాదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారీ అగ్నిప్రమాదం: సుల్తాన్‌పూర్, నారాయణపల్లి శివార్లలో కాలిబూడిదైన పశుగ్రాసం, వైర్లు, మోటార్లు





ఎలిగేడు, మే 22 సామాజిక తెలంగాణ.
ఎలిగేడు మండలంలోని సుల్తాన్పూర్ గ్రామ శివారులో ఎస్సారెస్పీ డీ--86 కాలువ నుండి వరి పొలాల్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి.ఈ మంటలు సుల్తాన్పూర్ శివారు నుండి నారాయణపల్లి శివారు వరకు వ్యాపించి వందలాది ఎకరాల్లో పంట పొలాల్లోని పశుగ్రాసం దగ్ధమైంది. రైతుల వ్యవసాయ బావులకు సంబంధించిన కరెంటు వైర్లు, కొంతమంది మోటార్లు కూడా కాలిపోయాయి.నష్టం జరిగిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు విజ్ఞప్తి చేశారు .

# మర్రిగూడలో ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె



మర్రిగూడ, మే 22 సామాజిక తెలంగాణ.
మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఐకేపీ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు వీఓఏలు నిరవధిక సమ్మె ప్రారంభించారు.వారు కనీస వేతనం రూ.20,000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ బీమా సౌకర్యం కల్పించి, అర్హులైన వీఓఏలకు సీసీ పదోన్నతులు ఇవ్వాలని కోరారు.“కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించే వరకు ఈ సమ్మె కొనసాగుతుంది” అని వీఓఏలు స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ఫోటో తిప్పలు



మర్రిగూడ, మే 22 సామాజిక తెలంగాణ.
మర్రిగూడ మండలంలోని పలు ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల్లో ఫేస్ రికగ్నిషన్, ఐరిస్ విధానాలు సరిగా పనిచేయకపోవడం, కొన్ని ప్రాంతాల్లో సెల్‌ఫోన్ సిగ్నల్స్ అందకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.హాజరు నమోదు కోసం ఎక్కువ సమయం వృథా అవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. “పాత పద్ధతిలోనే హాజరును సేకరించి పనిని కొనసాగించాలి” అని ఉపాధి హామీ కూలీలు అధికారులను కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

**-ఉపాధికూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**



ఎలిగేడు సామాజిక తెలంగాణ.
ఎలిగేడు మండలంలోని ర్యాకల్దేవుపల్లి గ్రామంలో ఉపాధిహామి కూలీలకు సర్పంచ్ మద్దెల రమాదేవి-సంపత్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూలీల హాజరును పరిశీలించి, ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను మరింత పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. కూలీలకు కనీస వేతనం, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం పూటనే పనులకు వచ్చి, ఎండ ఎక్కువ కాకముందే పనులు ముగించుకోవాలని సర్పంచ్ సూచించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎడ్ల సతీష్, మడ్లపల్లి అనిత-రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, కారోబార్ శ్రీనివాస్, కూలీలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి మహిళ మృతి

మర్రిగూడ, మే 22 సామాజిక తెలంగాణ
మర్రిగూడ మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కరుణశ్రీ (25) మృతి చెందింది.తన ఇంటి పై బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురైన ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై బి.రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 98 జీవో దీక్షకు 58 రోజులు

**-ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం విడ్డూరం : వెంకట్రామిరెడ్డి**



నందికొట్కూరు సామాజిక తెలంగాణ
నందికొట్కూరులో 98 జీవో దీక్ష 58 రోజులు పూర్తయినా స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం విడ్డూరమని రాయలసీమ సమితి అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి విమర్శించారు.శుక్రవారం శ్రీశైలం ప్రాజెక్టు బాధితులకు మద్దతు ప్రకటిస్తూ ఆయన మాట్లాడుతూ, "నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్య వెంటనే స్పందించి న్యాయం చేయాలి. కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్ర మంత్రుల ఇళ్లను ముట్టడిస్తాం" అని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నీటి ముంపు నిర్వాసిత బాధితులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముల డోర్ లాక్ సీళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నంద్యాల, మే 22 సామాజిక తెలంగాణ
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మాసపు తనిఖీల్లో భాగంగా నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్లో భద్రపరిచిన ఈవీఎంల గోదాములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాముల డోర్ లాక్ సీళ్ల స్థితిను పరిశీలించిన కలెక్టర్, ఈవీఎంల భద్రతకు సంబంధించిన రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అమలవుతున్నాయా అనే అంశాలను సమీక్షించారు."ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, లాగ్‌బుక్‌ను పరిశీలించి విధుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల పనితీరును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తహసీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు .

# సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం



నందికొట్కూరు, మే 22సామాజిక తెలంగాణ
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్ఐఆర్--2026 సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం షెడ్యూల్ ప్రకటించారు .శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నందికొట్కూరు ఏఈఆర్వో, తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 136-నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్సీ) పరిధిలోని అన్ని జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఎస్ఐఆర్--2026 షెడ్యూల్ వివరించారు.ఈ సమావేశంలో జూపాడుబంగ్లా, పగిద్యాల, పాములపాడు మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్, ఎలక్షన్ సీనియర్ సహాయకులు పాల్గొన్నారు .

# నందికొట్కూరులో ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు





నందికొట్కూరు, మే 22 సామాజిక తెలంగాణ
నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని సంగయ్యపేట రాయల్ ప్యాలస్ ఫంక్షన్ హాల్లో నూతన జీవనోపాధి, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రజలకు ప్రత్యామ్నాయ వృత్తులు, ప్రభుత్వ సబ్సిడీ రుణాలు, ఉపాధి అవకాశాలపై వివిధ శాఖల అధికారులు వివరించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రోహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారి సాదు రవికుమార్ మాట్లాడుతూ, "నాటుసారా వంటి చట్టవిరుద్ధ వ్యాపారాలను పూర్తిగా మానుకొని గౌరవప్రదమైన జీవనోపాధి వైపు అడుగులు వేయాలి. పీఎం విశ్వకర్మ వంటి పథకాల ద్వారా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు" అని సూచించారు.యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ, "స్వయం ఉపాధి, వ్యాపారాల స్థాపనకు బ్యాంకులు పూర్తి సహకారం అందిస్తాయి. గ్రూపులుగా ఏర్పడితే రుణాలు సులభంగా లభిస్తాయి. ఉన్నత చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్ సదుపాయం కూడా ఉంది" అని తెలిపారు.గ్రామీణ--పట్టణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, 8వ తరగతి చదివిన వారు విస్తారాకులు, పచ్చళ్ళు, వడియాలు వంటి గృహ పరిశ్రమలు పెట్టుకోవచ్చని అధికారులు వివరించారు. "రాబోయే జూన్ నెలలో నందికొట్కూరులో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నాం. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి (ఎన్‌కార్డ్ శాఖ), వెంకటరమణ (స్కిల్ డెవలప్మెంట్), ఎక్సైజ్ సి.ఐ. లక్ష్మణ దాసు, మోహన్ రెడ్డి, రామాంజనేయులు, ఎస్.ఐ. లుభాష్యం శ్రీనివాసులు, జగదీష్, మెప్మా అధికారి అర్చన, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# నిప్పులు కురుస్తున్నాయి

**- విపరీతంగా పెరిగిన ఉష్ణోగ్రతలు**
**- బయట ఎండ.. ఇంట్లో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి**
**- ముందస్తు జాగ్రత్తలతోనే ఉపశమనం**



ఆమనగల్లు, మే 22 సామాజిక తెలంగాణ
ఎండలు మండుతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి కాలు బయట పెడితే చాలు ముచ్చెమటలు పడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతుండటంతో ప్రజలు బయటకు రావడంలేదు. దీంతో ఉదయం 11 గంటల నుంచి రోడ్లు, వీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఒక వైపు ఎండ తీవ్రత, మరోవైపు ఇళ్లలో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జాగ్రత్తలు తప్పనిసరి.. ఎండలు విపరీతంగా పెరుగుతుండటంతో బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. ఎప్పటికప్పుడు నీరు తాగుతునే ఉండాలి. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే పండ్లను తినాలి. నూనె, మసాలాలు, వంటి ఆహారపదార్థాలకు, మద్యపానానికి దూరంగా ఉండాలి. తప్పనిసరి పరిస్థితిలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపి ఉపయోగించాలి. కాటన్ లేత రంగు దుస్తులు ధరించాలి. కచ్చితంగా వెంట నీటిని ఉంచుకోవాలి. జాగ్రత్తలు పాటించకుంటే వడదెబ్బకు గురికావాల్సి వస్తుంది. ఎండలో ఎక్కువగా తిరిగితే వడదెబ్బ, అతిసార వ్యాధి వచ్చే అవకాశం ఉంది. శరీర ఉష్ణోగ్రత పెరిగిన సందర్భంలో ఫీట్స్, పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితికి చేరుకునే వీలుంది. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించాలి చల్లని నీరు లేదా ఐస్ శరీరాన్ని తుడవాలి. వదులుగా ఉన్న నూలు దుస్తులు వేయాలి.- చల్లని నీరు లేదా ఉప్పు ఇతర లవణాలు కలిపిన నీరు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలి. వెంటనే చికిత్స కోసం సమీప ఆస్పత్రికి తరలించాలి.

# శ్రీశైలంలో అంకాళమ్మకు విశేష పూజలు



శ్రీశైలం, మే 22 సామాజిక తెలంగాణ
లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు.ప్రతీ శుక్రవారం దేవస్థానం సేవగా జరిగే ఈ విశేష పూజలో అభిషేకం, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు ఘనంగా జరిగాయి .ప్రధాన ఆలయానికి ఎదురుగా, ఉత్తరముఖంగా ఉన్న అంకాళమ్మ ఆలయం శ్రీశైల గ్రామదేవతగా ప్రత్యేక స్థానం కలిగి ఉంది. దేవీభాగవతం ప్రకారం గ్రామదేవతలు ప్రకృతి శక్తుల ప్రతిరూపాలుగా భావించబడతాయి.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి కుడి చేతుల్లో కత్తి, సర్పంతో చుట్టబడిన డమరుకం, ఎడమ చేతుల్లో పానపాత్ర, త్రిశూలం ధరించి, కిరీట మకుటంతో అలంకరించబడి ఉంటుంది.కార్యక్రమం నిర్విఘ్నంగా జరగేందుకు ముందుగా మహాగణపతిపూజ నిర్వహించి, అనంతరం అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలంతో విశేష అభిషేకాలు జరిపారు.

# ఇంటి నిర్మాణానికి చేయూత



ఆమనగల్లు, మే 22 సామాజిక తెలంగాణ
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు చెందిన గండికోట యాదయ్య, గోవుల జంగయ్య, ఒర్సు శేఖర్ ల ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో చేయూతనందించారు. వారి ఇంటి నిర్మాణానికి సిమెంట్ బ్యాగులను శుక్రవారం కౌన్సిలర్ కాలే యశోదమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో పేదలను ఆదుకోవడమే ఉప్పల వెంకటేష్ లక్ష్యమని తెలిపారు. గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలే విక్రమ్, వరికుప్పల బాబు, గండికోట వీరేష్, గండికోట శ్రీను, గోగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com